

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

బుధవారం,12 నవంబర్ 2025

8 పేజీలు


### పంటలకు మెరుగైన ధర అందించడమే

# ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ లక్ష్యం

- పొలాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లతో రైతులకు అదనపు ఆదాయం
- రూ.102 కోట్లతో రమణ సింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పార్థసారథి






**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రైతులు తాము పండించే పంటలకు మెరుగైన ధరను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫుడ్‌ప్రాసెసింగ్ పాలసీ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచారపౌర సంబంధాలశాఖమంత్రికొలుసు పార్థసారథి అన్నారు. కనిగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి 60 పారిశ్రామిక ప్రాజెక్టులు ,51 ఎంఎస్‌ఎంఈ లు ప్రారంభోత్సవంలో భాగంగా నూజివీడు మండలం మొర్సపూడి లో 102 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేయనున్న రమణసింగ్ గ్లోబల్‌ఫుడ్‌పార్క్‌ను పనులను మంగళవారం ముఖ్య మంత్రి వర్చ్యువల్‌గాశంఖుస్థాపనచేయగా, నూజివీడు మండలం మొర్సపూడిలో రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ పరిశ్రమకు మంగళవారం మంత్రి పార్థసారధి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశప్రధానినరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని వ్యవసాయకంగా,ఆర్థికంగా, పారిశ్రామికంగా దేశంలోనే ప్రధమ స్థానంలో నిలిపేందుకు విజన్ కలిగిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అలుపెరగని కృషిచేస్తున్నారన్నారు. రైతులకుతాము పండించిన పంటలకు గిట్టుబాటు లేని పరిస్థితిని ఎన్నటికీ రానీయకుండా రైతుల అవసరాలను ముందుగానే తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునే ప్రభుత్వం తమ దన్నారు. రమణసింగ్

- తరువాయి 2లో..

### కూటమి ప్రభుత్వంలో

# యువకులకు ప్రాధాన్యత

- ఏఎంసీ చైర్మన్ దుర్గ పార్వతి ప్రమాణ స్వీకారంలో మంత్రి నాదెండ్ల





**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** యువకులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి, పౌరసరఫరా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. చింతలపూడిలో ఏఎంసీ చైర్మన్ చీదరాల దుర్గ పార్వతి ప్రమాణ స్వీకారనికి ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేబొల్లిశెట్టి,సత్య నారాయణ, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ భవిష్యత్తులో నాయకత్వం పెరగటానికి యువకులకు అవకాశం ఇచ్చారని అన్నారు.పదవి అంటే అలంకరణ కాదు అని,పదవి అంటే బాధ్యత అని జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ చెప్పారని,అందులో భాగంగా యువకులకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. చింతలపూడి ఏఎంసీటీడీపీ,బీజేపీ పార్టీలకు ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్ని అవమానాలు పడిన ఎన్ని ఇబ్బందులు పడిన తట్టుకొని ఆ పట్టుదలతో ఇక్కడ వరకు తీసుకువచ్చింది అన్ని అన్నారు. చింతలపూడి గతంలో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నారని జిల్లాలో మొట్టమొదటి సభని చింతలపూడిలో ఏర్పాటు చేసేరాని,42 కౌలు రైతు కుటుంబంలను ఆదుకున్నారని రాష్ట్రవ్యాప్తంగా చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు.గత సంవత్సరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో చింతలపూడి నియోజకవర్గానికి పంచాయతీరాజ్ తరఫున 30 కోట్ల రూపాయలు ఇచ్చామని ఇప్పుడు ఈనెలాఖరులోపు మరల నిధులు విడుదల చేస్తామని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. కొన్ని సమస్యల అనేవి,ఉన్నాయని, సమస్యలు అధిగమించేందుకు

- తరువాయి 2లో..

## జిల్లాలో ఈనెల 18 నుండి సెక్షన్ 30 చట్టం అమలు

- సభలు,సమావేశాలు ర్యాలీలు, ధర్నాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ ఈనెల 18వ తేది నుండి వచ్చే నెల 17వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా అమలులో ఉంటుందని పోలీసు శాఖ ప్రకటించింది.పబ్లిక్ మీటింగ్, ప్రదర్శనలు, ర్యాలీలు , ధర్నాలు నిర్వహించాలం టే స్థానిక పోలీస్ అధికారి నుంచి ముందుగా అనుమతి తీసుకోవాలని కోరారు. ఎదైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉంటే, పోలీస్ అధికారి ఆసమావేశాన్ని నిషేధించవచ్చు లేదా ఆంక్షలు విధించవచ్చు అన్నారు.

- తరువాయి 2లో..

# కరాటం హితబోధ ఎవరికి..?

- ఏంఎసీ ప్రమాణ స్వీకారంలో ప్రజాప్రతినిధులకు చురకలు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** చింతలపూడి వ్యవసాయ మార్కెట్‌కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం చింతలపూడి మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసరపరాల శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సమావేశలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసినప్రసంగంలోని కొన్ని కామెంట్లు ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు, అధికారులకు హితోపదేశంగా ఉన్నాయన్న చర్చలు నడుస్తున్నాయి. కరాటం తన ప్రసంగంలో రైతుల దుస్థితి వివరించారు. ప్రస్తుతం రైతులకు ఏమాత్రం విలువలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి గెలుపులో కార్యకర్తలు, నాయకులతో పాటు రైతుల ఓట్లు కూడా ఉన్నాయని..ఇప్పుడు వారికి ఎమ్మెల్యేల దగ్గర అపాయింట్‌మెంట్లు లేవన్నారు.గతంలో తాను మాజీ ఎమ్మెల్యే ఘంటా మరళీ రామకృష్ణ రైతాంగం సమస్యల పరిష్కారంలో ప్రత్యేకశ్రద్ధతో పనిచేసేవారమని.. ఇప్పుడు అలాంటిసేవలు రైతులకు అందడంలేదని వాపోయారు. ప్రస్తుతం డబ్బున్న వారే రాజకీయవేత్తలుగా చలామణి అవుతున్నారు.. రైతులకు ఎమ్మార్వో ఆఫీసుల్లో గుర్తింపు, గౌరవం కూడా దక్కడం లేదన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు తీర్చేవారే కనపడడం లేదని.. రైతులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని.. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ రైతుల చుట్టూ తిరగాలని సూచించారు.కొత్తఏఎంసీ ఛైర్మన్‌చీదరాల దుర్గా పార్వతి మధుబాబు నిజాయితీగా, గౌరవంగా ఉంటూఎవరి నుంచిఏఫోన్ వచ్చినా అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కరించాలన్నారు. దుర్గా పార్వతిని స్వయంగా దగ్గరకు పిలిచి నీపదవి కాలంలో ఎలావిధులునిర్వహిస్తావు?అని ప్రశ్నిస్తూనే ఆమెకుకొన్ని సూచనలు,సలహాలుఇచ్చారు. ప్రజలు ,రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. కొత్తగా పదవులు అలంకరించిన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణ ఇస్తే బాగుంటుందన్న

- తరువాయి 2లో..

## మాజీ సీఎం జగన్‌తో పార్టీ నేతల భేటీ



**తాడేపల్లి/జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్య మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డితోజిల్లానాయకులు మంగళవారం గుంటూరు జిల్లాలోని తాడేపల్లిలో గల వైసిపి కేంద్ర కార్యాలయంలో సమావేశం అయ్యారు.ఈసందర్భంగా జిల్లాలో జరుగుతున్న వైసీపీకార్యక్రమాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై పార్టీ ఆదేశాను సారం కోటి సంతకాల సేకరణ అన్ని నియోజకవర్గాల్లో బాగా జరిగిందని వివరించారు.ఈనెల 12వ తేదీనజరిగేరాష్ట్ర వ్యాప్త ఆందోళనను నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని జగన్‌కు వివరించారు.పార్టీ అధినేతను కలిసిన వారిలో ఏలూరు జిల్లా అధ్యక్షులుదూలం నాగేశ్వరావు, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకు జెట్టి గురునాధరావు, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు ఉన్నారు.

# ముస్లిం మైనార్టీ సంక్షేమానికి టిడిపి సముచిత స్థానం

– నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ అలీ జిన్నా



పెనుమంట్ర, మేజర్ న్యూస్: ముస్లిం మైనార్టీ సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్ అలీ జిన్నా అన్నారు. సోమవారం ఉదయం కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారోత్సవానికి టిడిపి శ్రేణులు, ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి కార్ల ర్యాలీతో చలో తాడేపల్లి బయలుదేరి వెళ్లారు. తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ల చైర్మన్ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ముస్లిం మైనారిటీ సలహాదారులు మహమ్మద్ షరీఫ్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాగు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చైర్మన్గా కే నాగుల్ మీరా ప్రమాణ స్వీకారం చేయగా 15 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో ఆచంట నియోజకవర్గానికి చెందిన షేక్ సయ్యద్ అలీ జిన్నా ప్రమాణ స్వీకారం నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు అభిమానులు మైనార్టీ నాయకులు గజమాలతో సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు కండిబోయిన శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు పెనుమెత్స వివేక రాఘవేంద్ర రాజు, జనసేన అధ్యక్షులు తోరం వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# 26 మంది సిఆర్ఆర్ పీజీ విద్యార్థుల రక్తదానం





ఏలూరు, మేజర్న్యూస్ :స్థానిక సర్ సి.ఆర్. రెడ్డి పి.జి. కళాశాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో 26మంది పిజి విద్యార్థులు రక్తదానం చేశారని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్,సర్ సి అర్ ఆర్ విద్యాసంస్థల కార్యదర్శి డా.ఎం.బి.ఎస్.వి. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ అత్యావసర పరిస్థితులలో సర్ సి ఆర్ రెడ్డి విద్యాసంస్థల కళాశాలల నుండి ఎక్కువ మంది విద్యార్థులు రక్త దానం చేయటం ద్వారా తలసేమియా, సికిల్ సెల్, ఎనీమియా వ్యాధిగ్రస్థ చిన్నారులకు రక్త మార్పిడి చేయగలుగుతు న్నామన్నారు. రెడ్ క్రాస్ డ్యూటీ డాక్టర్ వి.వి.ఎన్. శాస్త్రి, పి.ఆర్.ఓ కె.వి. రమణల పర్యవేక్షణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన విద్యార్థులను డా.ఎం.బి.ఎస్.వి. ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమ ంలో కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు,డైరెక్టర్ డా. వి.ఆర్. ఎస్. బాబు యలమర్తి, కార్యక్రమ కో–ఆర్డినేటర్ డా. తేర రాజేష్, వివిధ విభాగాధిపతులు ఏ. విజయ్ కుమార్, డా. జి. రాము, యం. రత్నాకర్, యం.రాజు అధ్యాపకులు యం. ఉపేంద్ర, డా.టి. సుబ్రహ్మ ణ్యం, ఏ.వి. శ్రీరాం, సి.హెచ్. కరిష్మా పాల్గొన్నారు.

# వైభవంగా జిల్లా యువజనోత్సవాలు

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరులోని సిహెచ్ఎస్డి సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో జిల్లా యువజనోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుండి యువకులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సంగీతం, నృత్యం, ఫోక్ సాంగ్స్, ఫోక్ డాన్స్, కవితా పఠనం, సైన్స్ మేళా, వంటి విభాగాల్లో పోటీలు జరిగాయి.కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ గంటా పద్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరై, యువతలో సృజనాత్మకత, సామాజిక చైతన్యం పెంపొందించడానికి ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జిల్లా యువోత్సవంలో సెట్వెల్ సీఈఓ కె.ఎస్.ప్రభాకర రావు మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ పథకాల ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించబడుతున్నాయని తెలిపారు.యువకులు తమ ప్రతిభను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక ఆవిష్కరణలలో ప్రదర్శించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో ఈ యువోత్సవం ద్వారా ప్రతిభావంతులైన యువతను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, రాష్ట్ర స్థాయి యువజనోత్సవానికి ఎంపిక చేసిన వారిని అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గల ప్రముఖ కళాకారులను సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సివిజయ్ కుమార్ ,బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాణి , కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మేర్సీ , పర్యాటక శాఖ మేనేజర్ పట్టాభి, నాట్యాచార్యులు గండికోట రాజేష్, వాసు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# అభివృద్ధి దిశగా మట్టపర్రు గ్రామం

– మంత్రి నిమ్మల చొరవతో పనులు శరవేగం

పోడూరు,మేజర్ న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మట్టపర్రు గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని స్థానిక సర్పంచ్ దొమ్మేటి శ్రీను అన్నారు. గ్రామ ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యకలాపాలు అమలు అవుతున్నా యని ఆయన తెలిపారు. మట్టపర్రులో రోడ్డు నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగాఆయన మాట్లా డుతూ గ్రామాభివృద్ధికి కావాల్సిన నిధులను రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేకంగా కేటాయించడంతో



పనులకు ఊపందిందన్నారు. ఇంతవరకు పనులు నిలిచిపోయిన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పునః ప్రారంభమైం దని,గత 15 రోజులుగా జేసీబీ సహాయంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో కచ్చా డ్రైన్ల నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతోందని ఆయన తెలిపారు. అలాగే నీటి పారుదల,నీరు సాఫీగా వెళ్లే విధంగా సీసీ పైప్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసే చర్యలు వేగంగా జరుగుతున్నాయని గ్రామ ప్రజల అవసరాలను, ఇబ్బందులను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈపనులు చేపట్టామన్నా రు. మంత్రి సహకారం వల్ల నిధుల సమస్య లేకుండా పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

## పంటలకు మెరుగైన ధర అందించడమే ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

గ్లోబల్ఫుడ్ పార్క్ ఏర్పాటుద్వారా 700 మంది యువతకు ప్రత్యక్షంగా, 1500 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.సంక్షేమంతో తోపాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతను ముఖ్యమంత్రి ఇస్తున్నారన్నారని పార్ధసారధి వివరించారు.సబ్కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి విజన్స్వర్ణాంధ్ర–2047 సాధనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు భాస్కరరావు,విజయ మిల్క్ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎంపిపి శిరీష, ప్రభృతులు ప్రసంగించారు.ఈసందర్భంగా పారిశ్రామికవేత్తకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు చెక్కును మంత్రి అందించారు.అనంతరం మంత్రిని రమణసింగ్ గ్లోబల్ ఫుడ్పార్క్ యాజమాన్యం గోగినేని బాబు, గోగినేని పద్మావతి, బాలాజీలు దుశ్శాలువా,మెమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి,గృహనిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ,ఏపిఐఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, తహసీల్దార్, ఎంపిడిఓ, ప్రభృతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో యువకులకు ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి ఏఎంసీ మార్కెట్ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడాలని, రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని అన్నారు. రైతులు ఏ సమస్య మీద వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరితో కలిసికట్టుగా కూటమి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో చింతలపూడి ఎఎంసి చైర్మన్ జనసేన పార్టీకి రావటం అభినందనీయమని అన్నారు.ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కష్టపడిన ప్రతి ఒక్కరికి కోటమి ప్రభుత్వం గుర్తించి పదవులు ఇచ్చిందని,అందులో భాగంగా చిదరాల దుర్గ పార్వతికి ఏం సి చైర్మన్ ఇచ్చారని అన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం అని రెండు కళ్ళుగా భావించి ముందుకు వెళుతుందని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే అభివృద్ధిపై దృష్టి పెడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ,డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు,శేషు, మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన పార్టీ ఘంటసాల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేక ఈశ్వరయ్య, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈనెల 18 నుండి సెక్షన్ 30 చట్టం అమలు

మొదటిపేజీ తరువాయి

అనుమతి లేకుండా మీటింగ్,ర్యాలీ నిర్వహిస్తే అదే పోలీస్ యాక్ట్లోనూ లేదా ఐపీసీ సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయవచ్చు అనిఈపత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## కరాటం హితబోధ ఎవరికి..?

మొదటిపేజీ తరువాయి

తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాయకులను,ఎమ్మెల్యేలను గెలిపిం చే, ఓడించే సత్తా రైతాంగానికి ఉందన్న విషయం వారు గుర్తు పెట్టుకుంటే మంచిదన్నారు. కొందరు ప్రజాప్రతి నిధులు, ఎమ్మెల్యేలు ఎవరైనా వారిని కలవడానికి వస్తే.. వారు అందుబాటులో ఉండడం లేదన్నారు.

ఫోన్లు ఎత్తరు.. ఇంట్లో ఉన్నా లేరని చెప్పిస్తున్నారని అదితగదని చురకలుఅంటించారు. ఇలాఅ ప్రజాప్రతినిధులు ప్రవర్తిస్తున్నారని.. ఇప్పటికి అయినా వారు మారి ప్రజలకు, రైతాంగానికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే బాగుంటుందని పరోక్షంగా కరాటం రాంబాబు వారికి హితవు పలికారు.

# పిపిపి విధానాన్ని రద్దు చేసేందుకే కోటి సంతకాల సేకరణ





## – ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ

**ముదినేపల్లి ,మేజర్ న్యూస్** : పిపిపి విధానాన్ని రద్దు చేసేందుకే కోటి సంతకాల సేకరణ జరుగుతోందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండలం గురజ గ్రామంలో వైసీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ మండలంలో జరుగుతోందని ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకే ప్రభుత్వాలు పనిచేయాలని వైద్య విధానాన్ని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు వైద్యం అందకుండా పోతుందని , పిపిపి విధానాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం పునారాలోచన చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా సంతకాల సేకరణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రైవేటీకరణ జరిగితే పేద,మధ్యతరగతి పిల్లలందరూ వైద్య విద్యకు దూరమ వుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రామరాజు, వైస్ ఎంపీపీ రాచూరి రాధ,నాయకులు కోమటి విష్ణువర్ధన్ ,గంటా సంధ్య , మొట్రు ఏసుబాబు,షేక్ అల్లాబక్షు, శీలం రామకృష్ణ , మరీదు వసంతరావు , మీసాల రామకృష్ణ , వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

---

## విప్ నాయకర్ ను కలసిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బాబ్జి



**నరసాపురం,మేజర్‌న్యూస్** : రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పాలూరి బాబ్జి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం స్థానిక జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పాలూరి బాబ్జికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు,ఎఎంసి వైస్‌చైర్మన్ దేశనీడి గంగాధర్, పడాల మోహన్రావు,ఇంటి మురళి,గునిశెట్టి సత్యనారాయణ జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## ఆదాయ వనరుల పెంపుపై కార్యదర్శులకు 2రోజుల శిక్షణ



**భీమడోలు,మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు పెంచుకోవాలని, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలు మండల వనరుల కేంద్రంలో గ్రామపంచాయతీ అధ్యక్షులు,1 నుంచి 5వ తేదీ వరకు గల గ్రేడ్ పంచాయితీ కార్యదర్శులకు సొంత ఆదాయ వనరుల పెంపుపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రారంభించారు. శిక్షణా తరగతుల కోర్సు డైరెక్టర్లుగా సూరప్ప గూడెం,అంబరు పేట గ్రామపంచాయతీ కార్యదర్శులు ముత్తయ్య ,వెంకట్రావు వ్యవహరించారు. తొలి రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపుపై గ్రామ పంచాయతీల వారీగా ప్రణాళికలు తయారుచేసేందుకు శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీల సొంతవనరుల పెంపుదలలో భాగంగా పన్నులు, పన్నేతర కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి సుబ్బారావు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వార్షికోత్సవ వేడుకలు



**భీమడోలు,మేజర్‌న్యూస్** : దేశాభివృద్ధికి, సమాజాభివృద్ధికి, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర బ్యాంకులకు ఆదర్శంగా నిలిచిందని, పొలసానిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన తెలిపారు. భీమడోలు బ్యాంక్ శాఖలో మంగళవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107 వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ బ్యాంక్ మేనేజర్ రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలసానిపల్లి సర్పంచ్ కేకును కోసి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు శాఖ సీనియర్ మేనేజర్ రమేష్ బ్యాంకు శాఖ ద్వారా అందుతున్న సేవలు ఇతర అంశాల గురించి తెలియజేశారు. కమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మద్దిలో ' ఘంటా ' సోదరుల ఆధ్వర్యంలో కార్తీక అన్నసమారాధన



**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్:** ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన మద్ది ఆంజనేయస్వామి దేవాలయంలో మూడో కార్తీకమాస మంగళవారం సందర్భంగా భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది.

చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ సోదరులు సత్యంబాబుచే ఈఅఖండఅన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ద్వారకాతిరుమల మండలం తిరుమలం పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ మాసిరెడ్డి గాంధీ వెంకటరామ మోహనరావు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.

ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి మాట్లాడుతూ మద్ది ఆంజనేయ స్వామి భక్తుల కోర్కెలు తీర్చే కల్పతరువు అని, కార్తీకమాసం మంగళవారం ఆంజనేయ స్వామికి ఎంతో ప్రీతికరమైన రోజని అందువల్లే భక్తులు అశేష సంఖ్యలో ఇక్కడికి వస్తారని పేర్కొన్నారు. భక్తులందరికీ భగవంతుడు అనుగ్రహం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జివిఎస్‌వి ఆర్ ఎం మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్నందు ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీ జనార్ధన్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టినరోజైన నవంబరు 11 న జరుపుకుంటారని తెలిపారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీచేయడమైనది. ఈకార్యక్రమంలో సహోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి.లీల కుమారి.రోజా .పేరెంట్స్ కరణం వెంకట లక్ష్మి పాల్గొన్నారుపాల్గొన్నారు,

## యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ



**పాలకొల్లు, మేజర్ న్యూస్** : స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు మంగళవారం, యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ ను నిర్వహించారు. విద్యార్థుల్లో రాగింగ్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం కోసం, కళాశాలలో స్నేహ పూర్వక , భద్రమైన వాతావరణం నెలకొల్పడం విద్యార్థుల్లో పరస్పర గౌరవం, క్రమశిక్షణ, సహకార భావన పెంపొందించడం అనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా వియామిని, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి,ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ కె.భద్రాచలం,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి, జూవాలజీ విభాగాధిపతి డా యం రామకృష్ణ,అధ్యాపకులు,డా వి విజయలక్ష్మి, మన్మధరావు,జోష్న, రోహిత్ కుమార్ ,రమేష్ కుమార్,యం శిరీషా,కె రామలక్ష్మి,వంశి సుబ్బరామన్,పార్థసారధి అధ్యాపకులు, విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో అందరూ పోటీ పడాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్** : గ్రామ పంచాయతీల అభివృద్ధిలో అందరూ పోటీ తత్వంతో పనిచేయాలని పెనుమంట్ర ఎంపిపి కర్రి వెంకట రమణా రెడ్డి (వాసు) అన్నారుమంగళవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులుకు జరుగుతున్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా జరిగిన మొదటి రోజు శిక్షణకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నెలమూరు గ్రామ కార్యదర్శి వి.జ్ఞానపవన్ రీసోర్స్ పర్సన్ గా వ్యవహరించి ప్రతీ గ్రామంలో స్థానిక వనరులు గుర్తించి, పంచాయతీ ఆదాయం ఎలా పెంచుకోవాలో వివరించారు. స్థానిక ఎంపిడిఓ ఎన్.ఎన్.జె కృష్ణ మూర్తి మాట్లాడుతూ ప్రతీ పంచాయతీ గ్రామాభివృద్ధికి ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ఆ విధంగా వనరులను సద్వినియోగం చేసుకుంటూ, ఆదాయంపెంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ లో మండలం లోని సర్పంచ్ లు తమనంపూడి వీరెడ్డి (జుత్తిగ), బుర్రా రవికుమార్ (ఓడూరు),దొంగ మహాలక్ష్మి (మల్లిపూడి )తదితరులు, గ్రామ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది రొంగల ప్రేమసాయి, చింతపల్లి ఉదయకిరణ్, గుబ్బల జయ పవన్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత, సమగ్రతల కోసం వల్లభాయ్ పటేల్ కృషి





– భారీ ఐక్యతా ర్యాలీ ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు 'పాకా'

**నూజివీడు, మేజర్ న్యూస్** : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలలో భాగంగా మై భారత్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నూజివీడు పట్టణంలో మంగళవారం చిన్న గాంధీ బొమ్మ దగ్గర నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు యూనిటీ మార్చ్ (ఐక్యత ర్యాలీ) నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా భారతీయ జనతాపార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్, రాజ్యసభ సభ్యులు శ్రీ పాక వెంకట సత్యనారాయణ పాల్గొని జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. పట్టణ ప్రధాన రహదారుల మీదుగా కొనసాగిన ర్యాలీలో అగ్రభాగానా ఎం.పి పాక సత్యనారాయణ,బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ నిలవగా పెద్దసంఖ్యలో వివిధ కళాశాలలకు చెందిన విధార్థిని, విద్యార్థులు, పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాకా సత్యనారాయణ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం నిరంతరం కృషి చేసిన వల్లభాయ్ పటేల్ ఆదర్శప్రాయుడన్నారు. నేటితరానికిఅయనఆశయాలను తెలియచేసేందుకు దేశవ్యాప్తంగా ఐక్యత ర్యాలీలను నిర్వహించాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునందుకుని కేంద్రప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్నేని కృష్ణప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.ఆర్.కె. రంగారావు సీనియర్ నాయకుడు మల్లెపూడి రాజశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాధికారి మాటూరి రవికాంత్, కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అగ్రహారపు వెంకటేశ్వరరావు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బుర్రే శ్రీఖర్,ఐక్యత ర్యాలీ ప్రోగ్రాం జిల్లా ఇంచార్జ్ లు దొడ్డా నాగరాజు, పి.రమేష్, నాగ సురేష్, నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి , నూజివీడు రూరల్, చాట్రాయి, అగిరిపల్లి మండల అధ్యక్షులు నక్కా నాగ శివ, ఓబిళ్లనేని రాజా, సొంగా రంగారావు,పార్టీనాయకులుమాగంటి వాసు,భావరాజు పుల్లారావు,గోగినేని అప్పారావు,నక్కా శ్రీనివాసరావు,కొవ్వలి బాబురావు,పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్, కార్యదర్శి చాట్రాతి సూర్య ప్రకాష్ కుమార్, మరీదు శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ బోను అవినాష్ శ్రీ సారథి ఇంజనీరింగ్, శారదా, సిధార్థ, వాగ్దేవి కళాశాల విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ద్వారా 736 మందికి ఉద్యోగ నియామకం



**ఆగిరపల్లి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా అత్యంత ప్రతిస్టాత్మకంగా చేపట్టిన జాబ్ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఆగిరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో చేపట్టిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని సుమారు. 248 మంది హాజరు కాగా సుమారు. 114 మంది ఎంపికైనట్టు స్కిల్ డెవలప్మెంట్ అధికారులు తెలియ జేసారు. గతంలో ట్రిబుల్ ఐ.టీ.లో నిర్వహించిన జాబ్ మేళాకు సుమారు. 524 మందికి ఉద్యోగ నియామకం కాగా నూజివీడు హై స్కూల్లో జరిగిన ఉద్యోగ మేళాకు సుమారు. 98 మందికి ఉద్యోగ నియామకం జరిగిందని మంత్రి సారధి తెలిపారు. మంగళవారం నియామక పత్రాలు పొందిన యువతతో వర్చువల్‌గా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాదే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ,ఇంజనీరింగ్, డిప్లొమా చదివిన నిరుద్యోగ యువతీ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకుని మీ భవిష్యత్తుకి బంగారు బాట వేసుకోవాలని పిలుపునిచ్చారు. గత 16 మాసాలుగా నిర్వహించిన జాబ్ మేళాలో రాష్ట్రంలో 1లక్ష ఉద్యోగాలు, నియోజకవర్గంలో సుమారు. 736 ఉద్యోగాలు నియమించామన్నారు. ప్రతీ మూడు మాసాలకు ఒక సారి జరిగే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ,యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎన్,వేణు,మండల అభివృద్ధిఅధికారి భార్గవి, గోపి,నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజులపాలెంలో సత్తెమ్మ గుడి తొలగించే అంశంపై తక్షణమే చర్యలు

– అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం



(ఫైల్ ఫోటో )

**భీమవరం,మేజర్ న్యూస్** : నర్సాపురం మండలం సీతారాంపురం సౌత్ రాజులపాలెంకి చెందిన చెరుకూరి వెంకట సత్య నరసింహ రాజు తరపున హైకోర్టు న్యాయవాది గొట్టుముక్కల రోనాల్డ్ రాజు ఇచ్చిన నోటీసు లో పేర్కొన్న అంశాల ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని (ఆర్ఓసి నెంబర్ ఈ–1939818–2024 ల్యాండ్ ఎంక్రొచ్మెంట్స్ లేఖ ద్వారా) నర్సాపురం ఆర్డిఓ,జిల్లా పంచాయతీ అధికారి, వాటర్ రిసోర్సెస్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి, విద్యుత్ శాఖ డీఈకి, నర్సాపురం తహసిల్దార్‌కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలు జారీ చేశారు. రాజులపాలెంలో ప్రభుత్వ పోరంబోకు, ఇరిగేషన్ భూమి ఆర్ఎస్ నంబర్ 287/3, ఎల్ పి నంబర్ 1355లో ప్రభుత్వ అనుమతి లేకుండా వాటర్ ట్యాంకు కింద సత్తెమ్మ టెంపుల్,రాముడు, కృష్ణుడు విగ్రహాలు నిర్మించారని,ఇవి సుప్రీంకోర్టు జగ్‌పాల్ సింగ్ వర్సెస్ పంజాబ్ కేసులో,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1922 సెప్టెంబర్ 14వ తేదీన ఇచ్చిన సాధారణ తీర్పులలోని మార్గదర్శకాలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగాయని,అక్కడి ప్రజలు ఇళ్లలోని వారు బయటకు రాకుండా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందని

ఇదేమని అడిగిన వారిని బెదిరిస్తున్నారని న్యాయవాది రోనాల్డ్ రాజు నోటిస్ ద్వారా పేర్కొన్నారు. ఇది హిందూ మతానికి వ్యతిరేకం కాదని, ఫిర్యాది కూడా హిందూ మతస్తుడేనని,సమాజ శ్రేయస్సు దృష్ట్యా విచారించి అక్రమంగా నిర్మించిన అక్కడి కట్టడాలు తొలగించాలని న్యాయవాది కోరారు. కనుక తక్షణమే స్వయంగా సత్తెమ్మ గుడి తొలగించే అంశంపై పర్యవేక్షించి , అక్రమ నిర్మాణాలు చేసిన అంశాన్ని పరిశీలించి, వాటిని తొలగించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకొని తనకు నివేదిక సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశించారు.

## ఆధునిక భారతీయ విద్యకు పునాదులు వేసిన మౌలానా



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్** : భారత దేశంలో ఆధునిక విద్యా విధానం అమలకు మౌలా నాఅబ్దుల్‌కలాం ఆజాద్ పునాదులు వేశారని తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాంపురంలో గల జే బీరా విద్యా సంస్థల ఆధ్వర్యంలోజాతీయ విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాసిల్దార్ మాట్లాడుతూ మౌలానా అజాద్ ఒక అద్భుతమైన వ్యక్తి అతను విద్యాహక రూపాంతరశక్తి అనిఅన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా విద్యావేతగా ఆయన ఆధునిక భారతీయ విద్యకు పునాది వేశారని, పాఠశాలలో సర్వజనేక ప్రవేశం విశ్వవిద్యాలయ గ్రాండ్ కమిషన్ సాంకేతిక విద్య వంటిని అభివృద్ధి చేశారని అన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెబీర స్కూల్ డైరెక్టర్ ఫిన్నీ జోసఫ్,శారా జోసెఫ్, సీతారాంపురం సర్పంచ్ దొండపాటి వెంకటేష్,ప్రిన్సిపాల్ పిల్లి జయరాజుఉపాధ్యాయులు, విద్యార్థులుభారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే, ఎంపీలకు ఆహ్వానం



**అమలాపురం / నరసాపురం,మేజర్ న్యూస్** : ఈ నెల 29వ తేదీన నరసాపురం మండలం సీతారామ పురం బీర కాలేజ్ క్యాంప్స్‌లో జరగనున్న నరసాపురం నియోజకవర్గ మాలల ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని అమలాపురం ఎమ్మెల్యే అయిత బత్తుల ఆనంద్ రావు, మాజీలోక్ సభ స్పీకర్ దివంగత జిఎం సిబాలయోగి కుమారుడు అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్ బాలయోగికి ఆహ్వాన పత్రికలు అందించారు. మంగళవారం అమలాపురంలోని వారి కార్యాలయల్లో కలసి పుష్పగుచ్చాలు అందజేసి ఆహ్వానం పలుకారు. ఈ కార్యక్రమంలో మాలల ఆత్మీయ కమిటీ సభ్యులు న్యాయ వాది సోడ దాసిశ్రీధర్, మొగల్తూరు సర్పంచ్,పడవల సత్యనారాయణ, డి.హేన్లీ, గూటం జయబాబు,పటమట రాజు,దొండపాటి రవీంద్రబాబు పాల్గొన్నారు.

## వైభవంగా వాలీసుగ్రీవ గట్టు ఉత్సవం

– 2 వేల మందికి అఖండ అన్నసమారాధన



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలోని పాతూరు శివారు వాలీసుగ్రీవుల గట్టు కార్తీకమాస మూడో మంగళవారం ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. మంగళవారం ఉదయం గట్టుపై తారాదేవి, గరుత్మంతుడికి పీఎస్ఎల్ ఆచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పలువురు భక్తులు పాల్గొన్నారు. భక్తులు కొండపైన తారాదేవి, గరుత్మంతుడు, ద్వారపాలకుల విగ్రహాలు, రాములవారి పాదాలకు... గట్టు కింద వాలీ, సుగ్రీవులకు పూజలు నిర్వహించారు. ఒక దశలో పాతూరు నుంచి గట్టు వరకు దారిపొడవునా భక్తులు భారీగా పోటెత్తారు. పాతూరు భక్తసమాజం ఆధ్వర్యంలో గట్టు కింద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కామవరపుకోట,పాతూరు,కొత్తూరు, రామన్న పాలెం, ఆడమిల్లి, తాడిచర్ల, అంకాలంపాడు గ్రామల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. 2200 మందికి రకరకాల ఆహార పదార్థాలతో అఖండ అన్నసమారాధన నిర్వహించినట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# దళారులకు వద్దు - ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మండి





## – గిట్టుబాటు ధర పొందండి : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం జీలుగుమిల్లి సొసైటీ వద్ద ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, సర్పంచ్ చిర్రి జగదాంబ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు బకాయిలు పెట్టిన 16,700 కోట్ల రూ. కూటమి ప్రభుత్వం రాగానే రైతుల అకౌంట్లో జమ చేసిందని గుర్తు చేశారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి, కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.రైతుల సౌకర్యార్థం జీలుగుమిల్లి మండలంలో జీలుగుమిల్లి, కామయ్యపాలెం, ములగలంపల్లి లో కేంద్రాలను ఏర్పాటు చేశామని అలాగే పోలవరం నియోజకవర్గంలో మొత్తం 36ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ప్రతి కేంద్రంలో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ధాన్యం కొనుగోలు చేస్తారని అన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో మూడు రకాల పరీక్షలు చేసి మేలు రకం ధాన్యానికి ఏ గ్రేడ్ 2,389 రూ.సాధారణ రకానికి 2,369 రూ. గా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని అన్నారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వెలగల అజయ్ కుమార్, ఎంపీపీ పోశమ్మ, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బీజేపీ జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, పేరాబత్తులు ధనంజయ్, పద్దం వెంకటకృష్ణ, గద్దె సుబ్రమణ్యం, గారపాటి శ్రీనివాస్, కొప్పుల సత్యనారాయణ, ఉలవల వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి బుజ్జి బాబు,ఏవోలు గంగాధరం,పోశారావు,ఏఈఓ బాలాజీ, సొసైటీ అధికారులు పసల జయంత్, జగదీష్, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడమంచిలిలో
# కోటి సంతకాల సేకరణ



**ఆచంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మితి వేణు బాబు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ లో భాగంగా ప్రజల నుండి స్వచ్ఛందంగా సంతకాలు సేకరణ చెకరణ చేయడం జరుగుతుందని వైసీపీ సీనియర్ నాయకులు సుంకర సీతారామ్ తెలిపారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెద విద్యార్థులకు వైద్య విద్యా దూరం చేయాలనే లక్ష్యమంతో పిపిపి విధానాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు,పెదప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు ఆవలంభిస్తున్నా ఏకైక ప్రభుత్వం కూటమి అని విమర్శించారు,ఈ కార్యక్రమంలో యూత్ ఎగ్జిస్యూటివ్ రొక్కల బన్ను,మండలం యూత్ ప్రధాన కార్యదర్శి కోట గిరిధర్,మెంబర్ వార్డు మెంబర్ బొంతా సుబ్బారావు ,వైసీపీ నాయకులు సల్లపూడి పుష్పరాజు, పోలిశెట్టి వనమరాజు,గోగులమండ ఇశ్రాయేలు,వర్ధనపు నాగేశ్వరరావు, పుచ్చకాయల రమేష్, వరసాల నాగేంద్ర, ఊడి ప్రకాష్, గోగులమండ రాజేష్,కోటే నర్సింహామూర్తి పాల్గొన్నారు.

## మృతి చెందిన యువకుడి నేత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యులు



**కైకలూరు,మేజర్ న్యూస్** : మరణానంతరం తన నేత్రాలు దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసా దించి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు ఓ యువ కుడు. కైకలూరు మండలం ఆటపాక అగ్రహారం గ్రామానికి చెందిన మారగాని కారుణ్య (19) విజయవాడ ప్రభుత్వాసుపత్రి నందు గత 10 రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో తమ కుమారుడి నేత్రాల ద్వారా మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించాలనుకున్న తల్లిదండ్రులు కారుణ్య నేత్రాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపారు.కారుణ్య మృతదేహం నుంచి నేత్రాలను ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రి నేత్ర విభాగం వైద్యులు సేకరించారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**కైకలూరు,మేజర్ న్యూస్** : స్థానిక కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగిందని కళాశాల చరిత్ర శాఖాధిపతి డాక్టర్ ఎం హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైస్ శ్రీలత మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ,మొదటి విద్యా శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం చేసినటువంటి విద్యాసంస్కరణలు కొనియాడారు విద్యారంగంలో ఆయన చేసిన సేవలకు గాను ఆయన జన్మదినాన్ని నేషనల్ ఎడ్యుకేషన్ డే గా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.హరి ప్రసాద్ మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి మౌన అబుల్ కలాం ఆజాద్ గొప్ప లౌకికవాది, రచయిత ,పత్రికా సంపాదకులుగా ఆయన సేవలు మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ.కేదారి,కళాశాల ఐక్య కోఆర్డినేటర్ డాక్టర్.ఆర్ జల బాబు, ఆంగ్ల శాఖధిపతి రవికుమార్, వృక్ష శాస్త్ర శాఖాధిపతి ప్రసూనాంబ, కంప్యూటర్ డిపార్ట్మెంట్ కుముదా,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మారేడు పత్రితో ప్రతేక అలంకరణలో అభయాంజనేయ స్వామి దర్శనం



పెనుమంట్ర, మేజర్‌న్యూస్ : మార్టేరు జెడ్ వంతెనదగ్గరశ్రీ అభయాంజ నేయ స్వామిని, స్వామి వారికి ఎంతో ప్రీతి ప్రా తకమైన మంగళవారం మారేడు పత్రితో ప్రతేక అలంకరణ లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే విజయ గోపాలచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీ కరించారు.

కమిటీ సభ్యుల్లో ఒకరైన కర్రీ అచ్చుతామారెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ అలంకరణకు సహకరిస్తున్న భక్తులకు కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చెత్త తరలింపు పై జిందాల్ కంపెనీతో కమిషనర్ సమావేశం



**నరసాపురం, మేజర్ న్యూస్:** పురపాలక సంఘం పరిధిలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న పొడి చెత్తను గుంటూరు జిందాల్ వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు తరలించే అంశంపై, పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య జిందాల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌తో సమావేశమయ్యారు. మంగళవారం గుంటూరులో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా కమిషనర్ మున్సిపాలిటీ పరిధిలో ఉత్పత్తి అవుతున్న పొడి చెత్త పరిమాణం, దాని స్వరూపం గురించి వివరించి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నివారణ చేసి, వాటిని ఎనర్జీ ఉత్పత్తికి వినియోగించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు.

జిందాల్ వెస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించి, మున్సిపల్ చెత్తను గుంటూరు ప్లాంట్‌కు తరలించి ప్రాసెస్ చేయడంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ చర్యతో పట్టణ పరిశుభ్రత మరింత మెరుగవుతుందని, డంప్‌యార్డులపై భారం తగ్గుతుందని, పర్యావరణ పరిరక్షణకు ఇది దోహదం చేస్తుందని కమిషనర్ తెలిపారు.

## పంచాయతీలు నిధుల సమీకరణపై దృష్టి సారించాలి : ఎంపీడీవో




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సర్పంచులు కార్య దర్శులు నిధుల సమీకరణపై దృష్టి సారించాలని ఎంపీడీవో వీరభద్ర రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు నిధుల సమీకరణ చాలా అవసరం అని, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పై ఆధారపడకుండా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

ఈ సందర్భంగా వైయస్ పాలెం పంచాయతీ కార్యదర్శి రాజు కార్యదర్శులు, సర్పంచులకు నిధుల సమీకరణకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో తెలిపారు. పంచాయతీల విస్తరణ అధికారి నాగేంద్ర కుమార్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# 13న శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణములోని శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి ఘంటసాల బ్రహ్మాజీ తెలిపారు.ప్రభుత్వ విప్,నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవు తారని ఆయన తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ సంయుక్తంగా ఈ మేళా నిర్వహిస్తున్నాయి.



18–35 సంవత్సరాల వయసు ఉండి, పదో తరగతి ఆపై చదివినవారు ఈ ఉద్యోగాలకు అర్హులు. ప్రతిష్టాత్మక కంపెనీలు పాల్గొనే ఈ జాబ్ మేళాను నిరుద్యోగ అభ్యర్థులు అందరూ సద్వినియోగం చేసుకోగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలల వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల బ్రహ్మాజీ తెలియజేశారు.వివరాల కోసం కె.నాగేంద్ర 95020 24765,82978 81777 సంప్రదించాలని వారు కోరారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అష్టోత్తర కలశాల పూజ





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ స్వాములు, మహిళలు ఆధ్వర్యంలో అష్టోత్తర కలశ శోభాయాత్ర వైభవంగా జరిగింది. శ్రీ అభయాంజనేయస్వామి గుడి దగ్గర నుంచి గ్రామ పురవీధులలో108 కళాశాలతో ఊరేగింపు జరిగింది. ఈ కలశాలలో పవిత్ర జలాలను తీసుకొచ్చి కలశాలను నింపి యాత్రని చేసినారు. ఈ కలశ యాత్రలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోలా ధర్మరాజు, ట్రెజరర్ కక్కిరాల అప్పారావు, కొప్పుల అన్నవరం, అర్చకులు కస్తూరి చిరంజీవి, బొంతు నాగరాజు స్వామి, గంధం నాగేశ్వరరావు, చిర్రి నాగరాజు, ఆనంద నాయుడు, అంజి తదితరులు గ్రామస్తులు మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

## 13న పెనుగొండలో అఘోరాలచే శోభాయాత్ర





**పెనుగొండ, మేజర్ న్యూస్:**ఆదియోగి విగ్రహముతో అఘోరాలచే బ్రహ్మాండమైన శోభాయాత్ర పెనుగొండలో ఈనెల 13వ తేదీన జరుగునని గురుస్వామి శ్రీ షణ్ముఖ కోటిలింగాలు తెలిపారు.లింగాల వీధిలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సోమేశ్వర స్వామి వారి ఆలయం వద్ద గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి గురుస్వామి శ్రీ షణ్ముఖ కోటిలింగాలు ఆధ్వర్యంలో శివస్వాములచే ఆదియోగి విగ్రహముతో అఘోరాలచే బ్రహ్మాండమైన శోభాయాత్ర జరుగునని,ఈ శోభయాత్రకు అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు,భవాని స్వాములు,హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శివస్వాముల బళ్ళ శేఖర్,గుండుబోగుల బన్ని, మండా ప్రసాద్, కుడిపూడి సత్యన్నారాయణ,కొమ్ముల రామకృష్ణ,కొల్లాటి కుమార్,శివ ప్రసాద్ కోరారు.

## సంఘటిత శక్తిగా హక్కులను సాధించుకోవాలి

– కార్తీక వన సమారాధనలో వక్తల పిలుపు





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** సంఘటిత శక్తిగా ఎదిగిన నాడే హక్కులను సాధించుకోగలుగుతామని వక్తలు పిలుపునిచ్చారు. ముదినేపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి నాయిబ్రాహ్మణ సంఘం రెండవ వార్షిక కార్తిక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం విధి విధానాలు కార్యాచరణ చర్చించారు. అనంతరం వనసమారాధన విశిష్టతను పంచుకుని ,అన్న సమారాధనలో పాల్గొన్నారు. సంగీత కచేరీలు అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సండ్రూరి వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు దాలిపర్తి లక్ష్మీనారాయణ ,కార్యదర్శి కోసూరి రమణమూర్తి , సంయుక్త కార్యదర్శి పావులూరి హరికృష్ణ, ట్రెజరర్ గాజులపల్లి రాజశేఖర్ , సంఘ ప్రముఖులు , నాయిబ్రాహ్మణ సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనేతరుల అక్రమ కట్టడాలకు బినామీలుగా వ్యవహరిస్తే కేసులు

– ఆదివాసీ సంక్షేమ పరిషత్ హెచ్చరిక




**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** మండలంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ కట్టడాలకు గిరిజనులు బినామీలుగా వ్యవహరిస్తే కేసులు వేస్తామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడె సీతారామయ్య హెచ్చరించారు.మంగళ వారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల గిరిజనేతరుల అక్రమ కట్టడాలను కూల్చివేసే సమయంలో కొంత మంది గిరిజనులు బినామీలుగా వ్యవహరించి గిరిజనేతరులకు కొమ్ము కాసారన్నారు. బినామీ గిరిజ నులపై ప్రొహిబిషన్ చట్టం 1998 ప్రకారం కోర్టులో కేసులు వేస్తామని స్పష్టం చేశారు. గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై యల్టీఆర్ కేసులు నమోదుకు ప్రతిఒక్క ఆదివాసీ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పొట్ల మోహన్ దొర,ఊకె ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుళ్ల ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్

# దిగ్భ్రాంతి



**ఢిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్ :** ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ పేలుడు ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసి ందన్నారు. ఈ దుర్ఘటనలో 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు ఉగ్రవాదులైనా, మరెవరైనా సరే శిక్ష అనుభవించక తప్పదని, ప్రజలెవరూ భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడం కోసం ఎంతవరకైనా వెళ్లి పోరాడతామని ప్రధాని మోదీ ఇప్పటికే చెప్పారని, కారు బాంబు పేలుళ్ల కారకులకోసం భద్రతా దళాలు గాలిస్తున్నాయని, త్వరలోనే నేరస్థులను పట్టు కోవడం జరుగుతుందన్నారు.

## పంట కాలువలోకి దూసుకెళ్లిన ఐషర్ వాహనం : ఇద్దరికి గాయాలు






**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు, నర్సాపురం జాతీయ రహదారి మృత్యు రహదారిగా మారింది, పెంకుళ్ళపాడు సమీపంలో నర్సాపూర్ నుంచి పాలకొల్లు వస్తున్న రొయ్యల కంటైనర్ గుంత లో పడి అదుపుతప్పి పక్కనే ఉన్న పంట కాలవలోకి దూసుకెళ్లింది,ఎదురుగా ఎవరు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది,దిగమర్రు నుంచి పాలకొల్లు వరకు రోడ్డు అధ్వానంగా తయారయింది, కంటైనర్ డ్రైవర్‌కు గాయాలు కావడంతో పాలకొల్లు ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు, డ్రైవర్‌కు గాయాలవడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, వాహనాన్ని క్రేన్ సహాయంతో బయటకు తీశారు,

## వేముల దీవి బాధితునికి యువత సహకారం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండల లోని వేములదీవి పడమర కాపులకొడప గ్రామానికి చెందిన ఉంగరాల మురహరి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఆ కుటుంబానికి ఆ గ్రామ యువజన సంఘం,పెద్దలు అండగా నిలిచారు.మానవతా దృక్పథంతో గ్రామంలోని యువజన సంఘం ఆధ్వర్యంలో రూ. 80వేలు నగదు సేకరించారు.ఆరోగ్య ఖర్చులు నిమిత్తం మంగళవారం నగదు రూ.80 వేలు మురహరికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు రైతులను కోరారు. మండలం లోని వడాలి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణ తో తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు విక్రయం చుకోవలసిన పనిలేదన్నారు. దళారులు , మధ్యవర్తులు ,మిల్లర్ల చేతిలో నష్టపోకుండా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించు కోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఏవో బివేణుమాధవ్ , రైతులు కట్టా కోటయ్య, మారగాని వీర శంకర్రావు, కట్టా రామయ్య, గొర్రెల అర్జునరావు, అనగాని రాంబాబు , వివిఏ సంధ్య, వీఆర్వో పద్మావతి , యూనిట్ ఇంచార్జి వీరమల్లు శేషు తదితరులు పాల్గొన్నారు.

## అధిక కట్నం కోసం భార్యను హింసించిన వ్యక్తికి 15నెలల జైలుశిక్ష

**ఇరగవరం మేజర్ న్యూస్ :** అధిక కట్నం కావాలంటూ భార్యను హింసించిన వ్యక్తి కి కోర్టు 1 సంవత్సరం 3 నెలలు జైలు శిక్ష విధించినట్లు సబ్ ఇన్స్పెక్టర్ జానా సతీష్ చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రేలంగి గ్రామానికి చెందిన బాధంపూడి సునీతా రాణికి తాడేపల్లిగూడెంనకు చెందిన బాధంపూడి శ్రీనివాస్ తో 2004 లో వివాహం జరిగింది. వివాహ అనంతరం ఇచ్చిన కట్నం సరిపోలేదంటూ అదనపు కట్నం కోసం వేధించడంతో అప్పటి ఎస్.ఐ. జానా సతీష్ కేసు చేసి కోర్టుకి తరలించారు. వాదోపవాదనల అనంతరం ముద్దాయికి పదిహేను నెలల జైలు శిక్ష, 4వేల 500 రూపాయలు జరిమానా విధిస్తూ ఫస్ట్ క్లాస్ ఏసిజె(జెడి)కం ఫస్ట్ క్లాస్ ఏజెఎఫ్ సిఎమ్ కోర్ట్ న్యాయమూర్తి పి.వి.నాగ రంజిత్‌కుమార్ తీర్పునిచ్చారు.ఏపిపి ఇ. హనుమంత రావు వాదనలు వినిపించగా ఎస్.ఐ జానా సతీష్, కోర్ట్ కానిస్టేబుల్ డి.హరికృష్ణ ప్రాసిక్యూషన్‌కి సహకరించారు.

# పిపిపి విధానంతోనే 220 మెడికల్ సీట్లు

**– కూటమి హయాంలోనే పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు**
**– ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన : ఎమ్మెల్యే రాధాకృష్ణ**



**తణుకు,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిపిపి విధానంతో మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు కేటాయించడం జరిగిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలతో గత ఐదేళ్ల కాలంలో అన్ని రంగాలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. మంగళవారం తణుకులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన కారణంగా నేడు కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుందని చెప్పారు. ఉన్న కొద్దిపాటి నిధులు రెండేళ్లలో మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కోత పడదా అనే ప్రశ్నించారు. జగన్ పాలనలో వైద్య ప్రమాణాలు పదో స్థానానికి దిగజారింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల కాలంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మించామని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి కేవలం రూ. 1500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలతో రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు పొందే అవకాశం లభించిందని చెప్పారు. ఫీజులు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయని పేర్కొన్నారు. 1995 –2004 మధ్యకాలంలో చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌కు ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 18 ప్రైవేటు రంగంలో 18 మొత్తం 36 మెడికల్ కాలేజీలు మన రాష్ట్రంలో నడుస్తున్నాయని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎక్కువమంది వైద్యులు కాగలిగారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాల కారణంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ప్రైవేటుకు కేటాయించారని చెప్పారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జగన్మోహన్ రెడ్డి ముఠా అబద్ధపు ప్రచారాలతో అలజడి చేస్తూ రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కుట్రను తిప్పి కొట్టి స్వర్ణాంధ్రను సాధించుకుని తెలుగువారు దేశంలో అగ్రస్థానంలో నిలబడాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పిఎం ఆవాస్ యోజన గృహప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తి

**– 595 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ**




**భీమవరం,మేజర్ న్యూస్**: రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల గృహాల నిర్మాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రేపు నవంబర్ 12వ తేదీన సామూహిక గృహప్రవేశాలను చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 లో పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించిన 6,770 గృహాలకు 6,600 ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకుని గృహప్రవేశాలను ఇప్పటికే పూర్తి చేసుకోవడం జరిగిందని,ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న100 ఇళ్ళ గృహ ప్రవేశాలను అన్ని నియోజకవర్గాల్లో రేపు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా కార్యక్రమాన్ని రేపు నవంబర్ 12వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఆకువీడు మండలం కుప్పనపూడి లేఔట్ లో నిర్వహించడం జరుగుతుందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకంలో 595 మంది లబ్ధిదారులకు కొత్తగా మంజూరు చేసిన ఉత్తర్వులు పంపిణీ కూడా ఈ కార్యక్రమాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సామూహిక గృహప్రవేశ కార్యక్రమాల్లో జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

# వివిధ ప్రోజెక్టుల భూసేకరణకు పీసా కమిటీ ఆమోదం తీసుకోవాలి

**– పోలవరం ఆర్అండ్ఆర్, జాతీయ రహదారులపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్ న్యూస్**: జిల్లాలో పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, కాలనీల నిర్మాణం, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ ను సంబంధిత గ్రామాలలో పీసా కమిటీ సమావేశాలు నిర్వహించి ఆమోదం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పునరావాస కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణానికి,సెల్ ఫోన్ నెట్వర్క్ టవర్ల ఏర్పాటు నిమిత్తం భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ పనుల నిమిత్తం పీసా కమిటీ గ్రామ సభలలో 1859. 74 ఎకరాలు ఆమోదం నిమిత్తం ఉంచగా, 1734. 63 ఎకరాలు ఆమోదం జరిగిందని, మిగిలిన 125. 11 ఎకరాలు ఆమోదం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా సేకరణ చేయాలవసిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు వెంటనే జారీ చేయాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి ఎన్ .హెచ్. 165, గ్రీన్ ఫీల్డ్ హై వే ,జీలుగుమిల్లి– పట్టిసీమ, ,పెదన–లక్ష్మీపురం 216–హెచ్ రహదారి, పట్టిసీమ–గూటాల రహదారుల భూసేకరణ పై, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఏలూరు జిల్లాలో చేపట్టే భూసేకరణ జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబందించి కోర్ట్ లలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో లు యం.అచ్యుత అంబరీష్,రమణ, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం,కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారి పోతురాజు,జిల్లా భూసేకరణ అధికారులు, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు ,తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు సమగ్ర చట్టం రూపొందించాలి

**– పంటల బీమా వర్తింప చేయాలి : ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర నేత జమలయ్య**



**ఏలూరు ,మేజర్ న్యూస్** : కౌలు రైతులకు సమగ్ర చట్టం రూపొందించి అన్ని సంక్షేమ పథకాలతో పాటు,పంటల భీమాను వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు చర్చ–గోష్టి కార్యక్రమం కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గన్ను వెంకట్రావు అధ్యక్షతన జరిగింది.ఈ చర్చ–గోష్టిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కౌలు రైతుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతుల పూర్తి వివరాలు లేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కేవలం 13 శాతం మంది కౌలు రైతులకు మాత్రమే గుర్తింపు కార్డు ఇచ్చారని,ఇంకా 87 శాతం మంది కౌలు రైతులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడంలో అనేక ఇబ్బందులు సృష్టిస్తుందని దీనివలన ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మహారాష్ట్ర, ఒరిస్సా,తో పాటు ఇతర రాష్ట్రాలలో కౌలు రైతులను ఆన్ లైన్ లో నమోదు చేసి అన్ని పథకాలు వర్తింపచేస్తాయని తెలిపారు.కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి కౌలు రైతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని డిమాండ్ చేసి నేడు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్చ–గోష్టిలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు తక్కిళ్ళపాటి ప్రసాదరావు, కాట్రు వెంకట్రామయ్య, బోడి గడ్డ ఏసు పాదం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, పి.కిషోర్, బి.కే.యం.యు., నాయకులు బుగ్గల ప్రభాకర్,బి.యేసు రత్నం,పాత పోతురాజు, ప్రజా సంఘాల నాయకులు గేదెల నాగేశ్వరరావు, బళ్ల కనకదుర్గారావు, కనకం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే సమానత్వం సాధ్యం

**– 18న జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయండి : సిపిఐ నేత హేమ శంకర్**



**ఏలూరు,మేజర్న్యూస్** : భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ)ఏలూరు ఏరియా కార్యవర్గ సమావేశం మావూరి విజయ అధ్యక్షతన ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నందు జరిగింది.సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యాయని విమర్శించారు.దేశంలో పెరిగిపోతున్న కుల అణచివేత, వివక్షతలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నవంబర్ 18వ తేదీన దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిందని ఈ కార్యక్రమాన్ని ఏలూరు ఏరియా పరిధిలో జయప్రదం చేయాలని కోరారు. ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలోని కుల,మత వ్యత్యాసాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని ఆ పోరాటాలలో భాగంగా జరిగే కార్యక్రమాలలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు కొల్లూరి సుధారాణి, శాయన అభిలాష్ కుమార్, గొర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంతోపాటు పారిశ్రామిక అభివృదికి సిఎం కృషి





**– జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్**

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :** రాష్ట్రాన్ని వ్యవసాయరంగంతోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి దిశలో పయనింపజేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జ్‌మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.కనిగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి 60 పారిశ్రామిక ప్రాజెక్టులు,51 ఎంఎస్ఎంఈ లు ప్రారంభోత్సవంలో భాగంగా ద్వారకా తిరుమల మండలం సిహెచ్. పోతేపల్లి లో 208 కోట్ల రూపాయలతో ఏర్పాటుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ను పనులను మంగళవారం ముఖ్యమంత్రి వర్చ్యువల్‌గా శంఖుస్థాపన చేయగా జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపథంలో నిలిపేందుకు మన రాష్ట్రంలో పెట్టుబడిదారులు పరిశ్రమలు ఏర్పాటుచేసేలా ప్రోత్సహించేందుకు ఈనెల 14,15 తేదీలలో విశాఖపట్నంలో అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక పారిశ్రామిక సదస్సును ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నారన్నారు. దీనివల్ల మన రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉందని, వాటితో పాటు మన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రైతులు తాము పండించే పంటలకు మరింత మెరుగైన ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేయడం మంచి మార్గమన్నారు. మన రాష్ట్రంలో ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు మంచి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, ఆయిల్ పామ్ సాగులో రైతులను ప్రోత్సహించి, మరింత విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పండించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. జిల్లా వృద్ధి రేటు 15 శాతం సాధనలో ఉద్యానవన పంటలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, 45 వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ పంట సాగవుతుందని, దీనిని 60 వేల హెక్టార్లకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ సిహెచ్. పోతేపల్లిలో 208 కోట్ల రూపాయలతో ఏర్పాటుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా 366 మందికి, పరోక్షంగా వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరిశ్రమల శాఖ (ఫుడ్ ప్రాసెసింగ్) కార్యదర్శి చిరంజీవి చౌదరి, ప్రభుత్వ విప్ , తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ ఆర్టిసి రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలి

**పెనుగొండ ,మేజర్ న్యూస్:** ఉద్యోగి ఏ సంస్థ లో పనిచేసిన ఆ సంస్థ అభివృద్ధి, పురోగతికి అంకిత భావంతో పనిచేయాలని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్య నారాయణ అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకేతర సిబ్బంది కంప్యూటర్ ప్రోగ్రామర్ మండ నాగేంద్ర కుమార్, ఆఫీసు అసిస్టెంట్ ముందూరి విజయలక్ష్మి, స్వీపర్ దంగేటి దుర్గా భవాని లను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# చింతలపూడి - టి.నర్సాపురం రోడ్డు నిర్మాణం వెంటనే చేయాలి

**– జిల్లా రోడ్ల అభివృద్ధికి చర్యలు**
**– గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల కష్టాలు తీర్చాలి**
**– జిల్లా ఇన్ చార్జ్ మంత్రి నాదెండ్లకి వినతిపత్రం అందజేసిన సామాజిక కార్యకర్తలు**



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** జిల్లా రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి ప్రత్యేకించి అధ్వానంగా తయారైన చింతలపూడి టి.నరసాపురం ప్రధాన రహదారి వెంటనే బాగు చేయాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల కష్టాలు తీర్చాలనీ కోరుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆహారం ,పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి మంగళవారం చింతలపూడి పర్యటన సందర్భంగా టీ నర్సాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు యస్‌డినా సర్ పాషా,కొరివి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ముందుగా టి.నర్సాపురం మండల ప్రజల తరపున మంత్రికి పుష్పగుచ్చం శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు ఈ సందర్భంగా టీ నర్సాపురం సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని చింతలపూడి – టి నర్సాపురం, ఎర్రగుంటపల్లి, జంగారెడ్డిగూడెం జీలకర్రగూడెం ప్రధాన రహదారులు అధ్వానంగా ఉండి ప్రయాణాలకు అసౌకర్యంగా ఉన్నాయనీ వీటితోపాటు పోలవరం నియోజకవర్గం టి నరసాపురం మండల పరిధిలోని గండిగూడెం,జీలుగుమిల్లి,అప్పలరాజు గూడెం రోడ్లు కూడా గుంతల మయంగామారడంతో ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నార న్నారు. జిల్లా పరిధిలోని రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలని వారు కోరారు అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల తోటల్లోకి దారి లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఇందులో చింతలపూడి టీ నర్సాపురం మండల రైతులు కూడా ఉన్నారు

వీరికి న్యాయం చేయటంతో పాటు టీ నర్సాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేకి ఎగ్జిట్ లేదా లూప్ లైన్ ఇప్పించాలని కోరారు.అలాగే టీ నర్సాపురం బండి రేపు వద్ద ఎర్ర కాలువపై బ్రిడ్జి నిర్మించాలని రైతుల చిరకాల కోరికను మన్నించాలని, చింతలపూడి మున్సిపాలిటీకి చేత డంపింగ్ కేటాయించాలని ఆవినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. కార్యక్రమం సమన్వయకర్తగా మండల జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు వ్యవహరించగాఈకార్యక్రమంలోకొరివి నాగేశ్వరరావు, అనుమోలు ప్రసాద్, చేబోలు శ్రీనివాస్, గంగుల నాగేశ్వరరావు, దొప్పసాని కృష్ణ, సవరాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# టి.నర్సాపురం అంటే కూటమి నేతలకు ఎందుకంత చులకన ?

**– ఈ గ్రామంలో నివసించేది ప్రజలు కాదా ?**
**– రోడ్ల దుస్థితి మీకు కనిపించడం లేదా !**




**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** టి.నర్సాపురం పేరుకు మాత్రమే మండల కేంద్రం మండలంలో 15 పంచాయతీలకు గాను సీసీ రోడ్లు 38 రోడ్ల కాను 34 రోడ్లు నిర్మించి కేవలం టి.నర్సాపురం గ్రామంలో నాలుగు రోడ్లకు శంకుస్థాపన చేసి ఆపివేయడానికి కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు 2024 నవంబర్ నెలలో ఈ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రోడ్లు విషయం ఒకటే కాదు ఈ గ్రామంలో సరైన డ్రైనేజీ కూడా లేదు. పబ్లిక్ టాయిలెట్స్ ఉండవు. పేరుకు మాత్రం అందరూ నాయకులే ఒక్క పార్టీలోనే మూడు నాలుగు వర్గాలు కూడా ఉంటాయి. ఈ మండలంలో నాయకులు టి.నర్సాపురం గ్రామం వైపు తలెత్తిచూడరు. ఎంతమంది సర్పంచులు మారినా ఈ గ్రామ తలరాత మాత్రం మారదు అంటూ బహిరంగంగానే చెప్పుకుంటున్న గ్రామస్తులు. పదవులకు మాత్రం పోటీలు పడుతున్నారే కానీ అభివృద్ధికి మాత్రం పోటీలు పడరేంటి అని వారు అంటున్నారు. గ్రామస్తుల ద్వారా ఇప్పటికే శాసనసభ్యునికి పలుమార్లు దరఖాస్తు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. టి నర్సాపురం – బంధంచర్ల వెళ్లే రహదారి, టి.నర్సాపురం – మక్కినవారిగూడెం వెళ్లే రహదారి, టి.నర్సాపురం – – బొర్రంపాలెం అడ్డరోడ్ టీ నర్సాపురం – చింతలపూడి రహదారి టీ నర్సాపురం – గండిగూడెం వెళ్లే రహదారి ముఖ్యంగా ఈ రహదారి బాగోలేదని ఆర్టీసీ సర్వే డిపార్ట్మెంట్ వచ్చి గండిగూడ వెళ్లే బస్సును కూడా రూట్ మళ్లించారు. ఇది జరిగి సుమారు సంవత్సర కాలం కావస్తున్న చూసి చూడనట్లే నాయకులు ఉన్నారు.

ఈ మండల కేంద్రంలో అత్యధిక జనాభా కలిగిన పంచాయతీ టి నరసాపురం అని చెప్పుకోవచ్చు.అధికార పార్టీ నాయకలు ఇన్ని సమస్యలు ఉన్న టి.నరసాపురంపై దృష్టి పెట్టకపోవడం ఇన్ని సమస్యలతో కూడిన వినతి పత్రం శాసనసభ్యులకి అందించిన కూడా చూసి చూడనట్లు వ్యవహరి ంచడం చూస్తుంటే ఈ గ్రామం అంటే అందరికీ చులకనే అనిపిస్తుందని ప్రజలు వ్యాఖ్యనిస్తున్నారు.

# 14,15 తేదీలలో సాయంత్రం నీరు బంద్

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు నగర ప్రజలకు మంచి నీటిని శుద్ధి చేసి అందించే హెడ్ వాటర్ వర్క్స్(పంపుల చెరువునందు) మెయింటినెన్స్ కారణంగా ఈనెల 14,15 శుక్రవారం–శనివారం 2 రోజులు రెండవ పూట సాయంత్రం 6 గంటలకు కుళాయిల ద్వారా మంచినీటి సరఫరా జరగదని మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం పూట యధావిధిగా మంచినీటి సరఫరా జరుగుతుందని,నగర ప్రజలు గమనించాలని కోరారు.

# హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

**– విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రావణ్ కుమార్ వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 7వ తేదీన సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో చనిపోయిన నమ్మి హరికృష్ణ అనే వ్యక్తిని గణేష్ కాలనీ తన ఇంటి వద్ద ఉండగా అదే కాలనీకి చెందిన నాయక్ దీపక్ అను వ్యక్తి మద్యం డబ్బులు విషయంలో గొడవపడినాడని కక్షతో మృతుడు ఇంటికి వచ్చి గొడవపడి చాకుతో పొడిచి చంపి పారిపోయినాడని మృతుని బావమరిది ఫిర్యాదు చేశారు.

జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల ప్రకారం ఏలూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ఏలూరు వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సత్యనారా యణకి రాబడిన సమాచారం మేరకు మంగళవారం ఏలూరు రూరల్ ఇంచార్జ్ ఎస్ఐ బి.నాగబాబు సిబ్బందితో కలిసి ఏలూరు నుండి పెదపాడు వెళ్ళే రోడ్‌లో నవేర పెట్రోల్ బంకు వద్ద మామిడి నాని,నాయక్ దీపక్ అనే నిందుతులను అరెస్టు చేశారు.